13-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - యోగము ద్వారా తత్వాలను పావనంగా తయారుచేసే సేవను చేయండి ఎందుకంటే ఎప్పుడైతే తత్వాలు పావనంగా అవుతాయో అప్పుడు ఈ సృష్టిపై దేవతలు పాదం మోపుతారు"

ప్రశ్న:- మీ కొత్త రాజధానిలో ఏ రకమైన అశాంతి ఉండదు - ఎందుకు?

జవాబు:- 1) ఎందుకంటే ఆ రాజ్యము మీకు తండ్రి ద్వారా వారసత్వముగా లభించినది, 2) వరదాత అయిన తండ్రి పిల్లలైన మీకు ఇప్పుడే వరదానాన్ని అనగా వారసత్వాన్ని ఇచ్చేసారు, ఈ కారణం వలన అక్కడ అశాంతి ఉండజాలదు. మీరు తండ్రికి చెందినవారిగా అవుతారు కావున మొత్తం వారసత్వమంతటినీ తీసేసుకుంటారు.

ఓం శాంతి. మనం ఎవరికి సంతానమో, వారిని సత్యమైన ప్రభువు అని కూడా అంటారని పిల్లలకైతే తెలుసు, అందుకే ఈ రోజుల్లో పిల్లలైన మిమ్మల్ని ప్రభువు యొక్క సంతానము అని కూడా అంటారు. సత్యం గురించి కూడా ఒక సామెత ఉంది - సత్యమైనదానినే తినాలి, సత్యమైనవాటినే ధరించాలి అని. ఇది మనుష్యుల ద్వారా తయారుచేయబడినది కావచ్చు, కానీ దీనిని తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. ఉన్నతోన్నతమైనవారు తండ్రేనని, వారికి ఎంతో మహిమ ఉందని పిల్లలకు తెలుసు, వారిని రచయిత అని కూడా అంటారు. మొట్టమొదటి రచన పిల్లలు. మీరు తండ్రి పిల్లలు కదా. ఆత్మలందరూ తండ్రితోపాటు ఉంటారు. దానిని తండ్రి ఇల్లు, మధురమైన ఇల్లు అని అనడం జరుగుతుంది. ఇదేమీ ఇల్లు కాదు. వారు మన అత్యంత మధురమైన తండ్రి అని పిల్లలకు తెలుసు. శాంతిధామము మధురమైన ఇల్లు. అలాగే సత్యయుగము కూడా మధురమైన ఇల్లే ఎందుకంటే అక్కడ ప్రతి ఇంటిలో శాంతి ఉంటుంది. ఇక్కడ ఇంటిలో లౌకిక తల్లిదండ్రుల వద్ద కూడా అశాంతి ఉంది, అలాగే ప్రపంచములో కూడా అశాంతి ఉంది. అక్కడైతే ఇంటిలో కూడా శాంతి ఉంటుంది, అలాగే మొత్తం ప్రపంచములో కూడా శాంతి ఉంటుంది. సత్యయుగాన్ని చిన్నని కొత్త ప్రపంచము అని అంటారు. ఈ పాత ప్రపంచము ఎంత పెద్ద ప్రపంచము. సత్యయుగములో సుఖ-శాంతులు ఉన్నాయి. ఎటువంటి హంగామాల విషయము ఉండదు ఎందుకంటే అనంతమైన తండ్రి ద్వారా శాంతి యొక్క వారసత్వము లభించి ఉంది. పుత్రవాన్ భవ, ఆయుష్మాన్ భవ అని గురువులు-పండితులు ఆశీర్వదిస్తారు. వీరేమీ కొత్త ఆశీర్వాదాలను ఇవ్వడం లేదు. తండ్రి నుండైతే ఆటోమేటిక్ గా వారసత్వం లభిస్తుంది. ఇప్పుడు తండ్రి పిల్లలైన మీకు స్మృతినిప్పించారు. దుఃఖమయ ప్రపంచం ఉన్నప్పుడు ఈ పారలౌకిక తండ్రిని భక్తి మార్గములో అన్ని ధర్మాలవారు తలచుకుంటారు. ఇది ఉన్నదే పతిత పాత ప్రపంచము. కొత్త ప్రపంచములో సుఖం ఉంటుంది, అశాంతి యొక్క మాటే ఉండదు. ఇప్పుడు పిల్లలైన మీరైతే పవిత్రులుగా, గుణవంతులుగా అవ్వాలి. లేకపోతే ఎన్నో శిక్షలను అనుభవించవలసి ఉంటుంది. తండ్రితోపాటుగా, లెక్కాచారాలు తీరేలా చేసే ధర్మరాజు కూడా ఉన్నారు. న్యాయసభ కూర్చుంటుంది కదా. పాపాలకు శిక్షలైతే తప్పకుండా లభించనున్నాయి. ఎవరైతే బాగా శ్రమిస్తారో, వారేమైనా శిక్షలు అనుభవిస్తారా. పాపానికి శిక్ష లభిస్తుంది, దానిని కర్మభోగము అని అంటారు. ఇదైతే రావణుడి పరాయి రాజ్యము, ఇందులో అపారమైన దుఃఖాలు ఉన్నాయి. రామ రాజ్యములో అపారమైన సుఖాలు ఉంటాయి. మీరు అర్థం చేయించడమైతే అనేకులకు అర్థం చేయిస్తారు, అయితే కొందరు వెంటనే అర్థం చేసుకుంటారు, మరికొందరు ఆలస్యంగా అర్థం చేసుకుంటారు. తక్కువగా అర్థం చేసుకుంటున్నారు అంటే వారు భక్తిని ఆలస్యంగా చేసారని అర్థం చేసుకోండి. ఎవరైతే ప్రారంభము నుండి భక్తిని చేసారో, వారు జ్ఞానాన్ని కూడా త్వరగా అర్థం చేసుకుంటారు ఎందుకంటే వారు ముందు నంబరులోకి వెళ్ళేది ఉంది.

ఆత్మలమైన మనం మధురమైన ఇంటి నుండి ఇక్కడకు వచ్చామని మీకు తెలుసు. సైలెన్స్, మూవీ, టాకీ ఉన్నాయి కదా. పిల్లలు ట్రాన్స్ లోకి వెళ్ళినప్పుడు అక్కడ మూవీ నడుస్తుందని వినిపిస్తారు. దానికి జ్ఞాన మార్గముతో ఎటువంటి సంబంధము లేదు. ముఖ్యమైన విషయము ఏమిటంటే, స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి, అంతే, ఇంకే విషయమూ లేదు. తండ్రి నిరాకారుడు, పిల్లలు కూడా అనగా ఆత్మ కూడా ఈ శరీరములో నిరాకారిగా ఉంది, ఇంకే విషయము అసలు తలెత్తదు. ఆత్మ యొక్క ప్రేమ అయితే ఒక్క పరమపిత పరమాత్మతోనే ఉంది. శరీరాలైతే అన్నీ పతితంగా ఉన్నాయి. కావున పతిత శరీరాల పట్ల ప్రేమ ఉండదు. ఆత్మ పావనంగా అవ్వొచ్చు కానీ శరీరమైతే పతితముగానే ఉంది. పతిత ప్రపంచములో శరీరము పావనముగా అవ్వనే అవ్వదు. ఆత్మ అయితే పావనముగా ఇక్కడే తయారవ్వాలి, అప్పుడు ఈ పాత శరీరాలు వినాశనమవుతాయి. ఆత్మ అయితే అవినాశీ. ఆత్మ పని అనంతమైన తండ్రిని స్మృతి చేస్తూ పావనంగా తయారవ్వడము. ఆత్మ పవిత్రముగా ఉంటే శరీరము కూడా పవిత్రమైనది

కావాలి. అది కొత్త ప్రపంచములో లభిస్తుంది. ఆత్మ పావనంగా అయిపోవచ్చు, ఆత్మ ఒక్క పరమపిత పరమాత్మతోనే యోగాన్ని జోడించాలి, అంతే. ఈ పతిత శరీరాన్ని అయితే అసలు ముట్టుకోను కూడా ముట్టుకోకూడదు. ఈ విషయాలను ఆత్మలతో తండ్రి మాట్లాడుతున్నారు. ఇవి అర్థం చేసుకోవలసిన విషయాలు కదా. సత్యయుగము నుండి మొదలుకొని కలియుగము వరకు శరీరాలకు వేలాడారు. అక్కడ ఆత్మ మరియు శరీరము రెండూ పవిత్రముగా ఉంటాయి, శరీరము లేక ఆత్మ వికారీగా అయ్యేందుకు అక్కడ వికారాలలోకి వెళ్ళరు. వల్లభాచారులు కూడా ఉంటారు, వారు ముట్టుకోనివ్వరు. వారి ఆత్మ ఏమీ నిర్వికారిగా, పవిత్రంగా ఉండదని మీకు తెలుసు. వల్లభాచారులది ఒక ధార్మిక సాంప్రదాయము, వారు తమను తాము ఉన్నతమైన కులం వారిగా భావిస్తారు, వారు శరీరాన్ని కూడా ముట్టుకోనివ్వరు. మేము వికారులము, అపవిత్రమైనవారము, ఈ శరీరమైతే భ్రష్టాచారము ద్వారా జన్మించింది అని వారు అర్థం చేసుకోరు. ఈ విషయాలను తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు. ఆత్మ పావనంగా అవుతూ ఉంటుంది, అప్పుడిక శరీరాన్ని కూడా మార్చవలసి ఉంటుంది. ఎప్పుడైతే 5 తత్వాలు కూడా పావనంగా అవుతాయో అప్పుడు పావనమైన శరీరాలు తయారవుతాయి. సత్యయుగములో తత్వాలు కూడా పవిత్రముగా ఉంటాయి కావున శరీరాలు కూడా పవిత్రమైనవి తయారవుతాయి. దేవతలు పతిత శరీరములో, పతిత ధరణిపై పాదం మోపరు. వారి ఆత్మ మరియు శరీరము రెండూ పవిత్రముగా, పావనముగా ఉంటాయి, అందుకే వారు సత్యయుగములోనే పాదం మోపుతారు. ఇది పతిత ప్రపంచము. ఆత్మ పారలౌకిక తండ్రియైన పరమాత్మను స్మృతి చేస్తుంది. ఒకరు శారీరక తండ్రి, ఇంకొకరు అశరీరి తండ్రి. అశరీరి తండ్రిని స్మృతి చేస్తారు ఎందుకంటే వారి ద్వారా ఎటువంటి సుఖ వారసత్వము తప్పకుండా లభించిందంటే ఇక స్మృతి చేయకుండా ఉండలేరు. ఈ సమయములో తమోప్రధానంగా అయి ఉండవచ్చు, అయినా కూడా ఆ తండ్రిని తప్పకుండా స్మృతి చేస్తారు. కానీ మళ్ళీ ఈశ్వరుడు సర్వవ్యాపి అనే తప్పుడు శిక్షణ లభిస్తుంది. అలాగే, మనిషి మనిషిగానే అవుతాడు అన్న విషయములో కూడా తికమకపడతారు. ఈ పొరపాట్లన్నింటినీ తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు. తండ్రి మన్మనాభవ అన్న ఒక్క మంత్రాన్నే ఇస్తారు, దాని అర్థం కూడా కావాలి. స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయండి. అంతే, ఇదే తపన ఉన్నట్లయితే దీని ద్వారా మీరు పావనంగా అవ్వగలుగుతారు. దేవతలు పవిత్రమైనవారు, ఇప్పుడు తండ్రి వచ్చి మళ్ళీ ఈ విధంగా పవిత్రముగా తయారుచేస్తారు. ఎదురుగా లక్ష్యాన్ని-ఉద్దేశ్యాన్ని ఉంచుతారు. విగ్రహాలను (మూర్తులను) తయారుచేసేవారు ఎవరైతే ఉంటారో, వారు మనిషి ముఖాన్ని చూసి వెంటనే అతని మూర్తిని తయారుచేసేస్తారు. వారు సజీవముగా ఎదురుగా కూర్చున్నట్లు ఉంటుంది. అవి జడమైన మూర్తులు అవుతాయి. ఇక్కడ తండ్రి మీతో అంటున్నారు - మీరు ఇటువంటి చైతన్య లక్ష్మీ-నారాయణులుగా తయారవ్వాలి. ఎలా తయారవుతారు? మనుష్యుల నుండి దేవతలుగా మీరు ఈ చదువు మరియు పవిత్రత ద్వారా అవుతారు. ఇది మనుష్యుల నుండి దేవతలుగా అయ్యే స్కూల్. వారు విగ్రహాలు మొదలైనవి ఏవైతే తయారుచేస్తారో, దానిని ఆర్ట్ (కళ) అని అంటారు. అక్కడ ఖచ్చితముగా అవే రూపురేఖలు మొదలైనవి తయారుచేస్తారు, ఇక్కడ ఖచ్చితముగా అవే రూపురేఖలతో తయారయ్యే విషయమైతే లేనే లేదు. ఇవి జడమైన చిత్రాలు, అక్కడైతే మీరు సహజముగా, చైతన్యముగా తయారవుతారు కదా. 5 తత్వాల చైతన్య శరీరము ఉంటుంది. ఇవైతే మనుష్యుల ద్వారా తయారుచేయబడిన జడమైన చిత్రాలు. ఖచ్చితముగా అదే విధముగానైతే తయారవ్వవు ఎందుకంటే దేవతల ఫోటోనైతే తీయలేరు. ట్రాన్స్ లో సాక్షాత్కారాలు చూస్తారు కానీ ఫోటో తీయలేరు. మేము ఇటువంటి సాక్షాత్కారాన్ని చూసాము అని అంటారు. చిత్రాన్ని అయితే స్వయమూ లేక ఇంకెవ్వరూ తయారుచేయలేరు. ఎప్పుడైతే తండ్రి నుండి జ్ఞానాన్ని తీసుకొని పూర్తి చేస్తారో, అప్పుడే స్వయం ఆ విధంగా తయారవుతారు, ఖచ్చితముగా కల్పక్రితము వలె తయారవుతారు. ఇది ఎటువంటి అద్భుతమైన ప్రకృతిసిద్ధమైన డ్రామా. తండ్రి కూర్చొని ఈ ప్రకృతిసిద్ధమైన విషయాలను అర్థం చేయిస్తారు. మనుష్యులకైతే ఈ విషయాలు ఆలోచనలో కూడా ఉండవు. వారి ముందుకు వెళ్ళి తల వంచి నమస్కరిస్తారు, వారు రాజ్యం చేసి వెళ్ళారని భావిస్తారు, కానీ ఎప్పుడు? అది తెలియదు. మళ్ళీ ఎప్పుడు వస్తారు లేక ఏమి చేస్తారు అన్నది ఏమీ తెలియదు. సూర్యవంశీయులు, చంద్రవంశీయులు ఎవరైతే ఒకప్పుడు ఉండి వెళ్ళారో, వారు ఈ జ్ఞానము ద్వారా ఖచ్చితముగా మళ్ళీ అదే విధంగా తప్పకుండా అవుతారని మీకు తెలుసు. అద్భుతం కదా! కావున ఈ విధంగా పురుషార్థం చేయడం ద్వారా మీరే దేవతలుగా అవుతారు అని ఇప్పుడు తండ్రి అర్థం చేయిస్తారు. సత్య-త్రేతాయుగాలలో ఏ కర్మ అయితే నడిచిందో అదే నడుస్తుంది. ఇది ఎంత అద్భుతమైన జ్ఞానము. ఎప్పుడైతే హృదయములో స్వచ్ఛత ఉంటుందో, అప్పుడే ఇది బుద్ధిలో నిలుస్తుంది. అందరి బుద్ధిలోనూ ఈ విషయాలు నిలవవు. కృషి ఉండాలి. కృషి లేకుండా ఫలమేమైనా లభించగలదా. తండ్రి అయితే పురుషార్థం చేయిస్తూ ఉంటారు. డ్రామానుసారంగానే జరుగుతూ ఉండవచ్చు కానీ పురుషార్థమైతే చేయవలసి ఉంటుంది. డ్రామాలో ఉంటే మా ద్వారా పురుషార్థం జరుగుతుందిలే అని అలా ఏమైనా కూర్చుండిపోతారా. మా భాగ్యములో ఉంటే పురుషార్థం తప్పకుండా జరుగుతుంది అని ఇటువంటి ఆటవిక ఆలోచనలు కలవారు కూడా ఎందరో ఉంటారు. అరే, పురుషార్థమైతే

నీవు చేయాలి. పురుషార్థము మరియు ప్రారబ్ధము ఉంటాయి. పురుషార్థము గొప్పదా లేక ప్రారబ్ధము గొప్పదా అని మనుష్యులు అడుగుతారు. ఇప్పుడు గొప్పదైతే ప్రారబ్ధమే అవుతుంది. కానీ పురుషార్థాన్ని గొప్పదిగా భావించడం జరుగుతుంది, దాని ద్వారా ప్రారబ్ధము తయారవుతుంది. మనుష్యమాత్రులు ప్రతి ఒక్కరికీ పురుషార్థము ద్వారానే అంతా లభిస్తుంది. దీనిని తప్పుగా తీసుకునే రాతిబుద్ధి కలవారు కూడా కొందరు ఉంటారు. వీరి భాగ్యములో లేదు అని అర్థం చేసుకోవడం జరుగుతుంది. వారు పడిపోతారు. ఇక్కడ పిల్లల చేత ఎంతగా పురుషార్థం చేయిస్తారు. రాత్రింబవళ్ళు అర్థం చేయిస్తూ ఉంటారు. మీ క్యారెక్టర్లను తప్పకుండా సరిదిద్దుకోవాలి.

నంబరువన్ క్యారెక్టర్ పావనంగా అవ్వడము. దేవతలైతే పావనంగానే ఉంటారు. మళ్ళీ ఎప్పుడైతే పడిపోతారో, క్యారెక్టర్లు పాడవుతాయో అప్పుడు పూర్తిగా పతితులుగా అయిపోతారు. మన క్యారెక్టర్ అయితే ఏ-వన్ గా ఉండేదని, మళ్ళీ పూర్తిగా పడిపోయామని ఇప్పుడు మీకు తెలుసు. అంతా పవిత్రతపైనే ఆధారపడి ఉంది, ఇందులోనే చాలా కష్టం ఉంటుంది. మనుష్యుల కళ్ళు చాలా మోసగిస్తాయి ఎందుకంటే ఇది రావణ రాజ్యము. అక్కడైతే కళ్ళు అసలు మోసగించనే మోసగించవు. జ్ఞానము యొక్క మూడవ నేత్రము లభిస్తుంది, అందుకే ధర్మము శక్తి వంటిది అని అనడం జరుగుతుంది. సర్వశక్తివంతుడైన తండ్రే వచ్చి ఈ దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తారు. చేసేదైతే అంతా ఆత్మే కావచ్చు కానీ మనుష్య రూపములో చేస్తుంది. ఆ తండ్రి జ్ఞాన సాగరుడు, వారి మహిమ దేవతల కంటే పూర్తిగా వేరైనది. కావున ఇటువంటి తండ్రిని ఎందుకు స్మృతి చేయరు. వారినే నాలెడ్జ్ ఫుల్, బీజరూపుడు అని అనడం జరుగుతుంది. వారిని సత్-చిత్-ఆనంద్ అని ఎందుకు అంటారు? వృక్షానికి బీజము ఉంటుంది, దానికి కూడా వృక్షము గురించైతే తెలుసు కదా. కానీ అది జడమైన బీజము. అందులో ఆత్మ జడముగా ఉన్నట్లు ఉంటుంది, మనిషిలో చైతన్య ఆత్మ ఉంటుంది. చైతన్యమైన ఆత్మను జ్ఞాన సాగరుడు అని కూడా అంటారు. వృక్షాలు చిన్నవి నుండి పెద్దవిగా అవుతాయి. కావున తప్పకుండా ఆత్మ ఉంది కానీ మాట్లాడలేదు. జ్ఞాన సాగరుడు... అని పరమాత్ముని మహిమ ఎంతగా ఉంది, ఈ మహిమ ఆత్మది కాదు, పరమ ఆత్మ అనగా పరమాత్ముని కోసం గాయనం చేయబడుతుంది, మళ్ళీ వారిని ఈశ్వరుడు మొదలైన పేర్లతో పిలుస్తారు. అసలైన పేరు పరమపిత పరమాత్మ. పరమ అనగా సుప్రీమ్. మహిమ కూడా చాలా గొప్పగా చేస్తారు. ఇప్పుడు రోజురోజుకు మహిమ కూడా తగ్గుతుంది ఎందుకంటే మొదట బుద్ధి సతోగా ఉండేది, తర్వాత రజోగా, తమోప్రధానముగా అయిపోతుంది. ఈ విషయాలన్నింటినీ తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు. నేను ప్రతి 5000 సంవత్సరాల తర్వాత వచ్చి పాత ప్రపంచాన్ని కొత్త ప్రపంచముగా తయారుచేస్తాను. సత్యయుగము, ఆది కాలము సత్యతతో నిండిన యుగము, ఇది సత్యము మరియు ఇది సత్యము అని మళ్ళీ నిరూపించబడుతుంది అని గాయనం కూడా ఉంది కదా. కొన్ని సామెతలు మంచివి తయారుచేయబడి ఉన్నాయి ఎందుకంటే వారు ఎంతైనా ఇంత పతితంగా లేరు. తర్వాత వచ్చేవారు ఇంత పతితంగా ఉండరు. భారతవాసులే చాలా సతోప్రధానులుగా ఉండేవారు, వారే మళ్ళీ అనేక జన్మల అంతిమములో తమోప్రధానులుగా అయ్యారు, ఇతర ధర్మ స్థాపకుల కోసం ఈ విధంగా అనరు. వారు ఇంత సతోప్రధానముగానూ అవ్వరు, ఇంత తమోప్రధానముగానూ అయ్యేది లేదు. వారు చాలా సుఖాన్నీ చూడలేదు, చాలా దుఃఖాన్నీ చూడరు. అందరికంటే ఎక్కువ తమోప్రధాన బుద్ధిగా ఎవరిది తయారయ్యింది? ఎవరైతే మొట్టమొదట దేవతలుగా ఉండేవారో, వారే అన్ని ధర్మాల కంటే ఎక్కువగా పడిపోయారు. భారత్ యొక్క మహిమనైతే చేస్తారు ఎందుకంటే ఇది చాలా పాతది. ఆలోచించినట్లయితే ఈ సమయములో భారత్ ఎంతగానో దిగజారిపోయింది. ఉన్నతి మరియు పతనము భారత్ కు సంబంధించినదే అనగా దేవీ-దేవతలకు సంబంధించినదే. ఇది బుద్ధి ద్వారా అర్థం చేసుకోవాలి. మనం సతోప్రధానముగా ఉండేటప్పుడు సుఖాన్ని కూడా ఎంతో చూసాము, మళ్ళీ దుఃఖాన్ని కూడా ఎంతో చూసాము ఎందుకంటే తమోప్రధానముగా ఉన్నాము. ముఖ్యమైనవి 4 ధర్మాలే - దేవతా ధర్మము, ఇస్లాం ధర్మము, బౌద్ధ ధర్మము మరియు క్రిస్టియన్ ధర్మము. మిగిలినవి వీటి నుండి వృద్ధి చెందుతూ వచ్చాయి. ఈ భారతవాసులకైతే తాము ఏ ధర్మానికి చెందినవారు అన్నది తెలియనే తెలియదు. ధర్మము గురించి తెలియని కారణంగా ధర్మాన్నే వదిలేస్తారు. వాస్తవానికి అన్నింటికంటే ముఖ్యమైన ధర్మము ఇదే. కానీ తమ ధర్మాన్ని మర్చిపోయారు. తెలివైనవారు ఎవరైతే ఉంటారో వారు, వీరికి తమ ధర్మముపై విశ్వాసము లేదు అని భావిస్తారు. లేకపోతే భారత్ ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా అయ్యింది! పిల్లలూ, మీరు ఎలా ఉండేవారు! అని తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. మొత్తం చరిత్రనంతటినీ అర్థం చేయిస్తారు. మీరు దేవతలుగా ఉండేవారు, అర్ధకల్పం రాజ్యం చేసారు. మళ్ళీ అర్ధకల్పం తర్వాత రావణ రాజ్యములో మీరు ధర్మభ్రష్టులుగా, కర్మభ్రష్టులుగా అయిపోయారు, ఇప్పుడు మళ్ళీ మీరు దైవీ సాంప్రదాయానికి చెందినవారిగా అవుతున్నారు. భగవానువాచ - తండ్రి కల్పకల్పమూ పిల్లలైన మీకే అర్థం చేయించి ఈశ్వరీయ సాంప్రదాయానికి చెందినవారిగా తయారుచేస్తారు. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మీ హృదయము యొక్క స్వచ్ఛత ద్వారా తండ్రి ఇచ్చే అద్భుతమైన జ్ఞానాన్ని జీవితములో ధారణ చేయాలి, పురుషార్థముతో ఉన్నతమైన ప్రారబ్ధాన్ని తయారుచేసుకోవాలి. డ్రామా అని అంటూ కూర్చుండిపోకూడదు.

2. రావణ రాజ్యములో వికారీ దృష్టి యొక్క మోసము నుండి రక్షించుకునేందుకు జ్ఞానము యొక్క మూడవ నేత్రముతో చూసే అభ్యాసము చేయాలి. నెంబర్ వన్ క్యారెక్టర్ అయిన పవిత్రతనే ధారణ చేయాలి.

వరదానము:- బ్రాహ్మణ జన్మ యొక్క జన్మపత్రిని తెలుసుకొని సదా సంతోషములో ఉండే శ్రేష్ఠ భాగ్యవాన్ భవ

బ్రాహ్మణ జీవితము కొత్త జీవితము, బ్రాహ్మణులు ఆదిలో దేవీ-దేవతలు మరియు ఇప్పుడు బి.కె.లు. బ్రాహ్మణుల జన్మపత్రిలో మూడు కాలాలూ చాలా మంచివి. ఏదైతే జరిగిపోయిందో అది కూడా మంచిది మరియు ఏదైతే జరుగుతూ ఉందో అది ఇంకా మంచిది మరియు ఏదైతే జరుగనున్నదో అది చాలా చాలా మంచిది. బ్రాహ్మణ జీవితము యొక్క జన్మపత్రి సదా మంచిగానే ఉంటుంది, ఇది గ్యారెంటీ. కావున స్వయం భాగ్యవిధాత అయిన తండ్రి భాగ్యపు శ్రేష్ఠ రేఖను గీసి తమవారిగా చేసుకున్నారు అన్న సంతోషములోనే సదా ఉండండి.

స్లోగన్:- ఏకరస స్థితిని అనుభవం చెయ్యాలంటే ఒక్క తండ్రి నుండి సర్వ సంబంధాల రసాన్ని అందుకోండి.